క్లుప్తంగా

నూతన కమిటీల ఎన్నిక

భువనగిరి : పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో కాంట్రాక్ట్ బిల్ కలెక్టర్ల జేఏసీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ జిల్లా అధ్యక్షుడిగా ముత్యాల చంద్రకాంత్, ఉపాధ్యక్షుడిగా దేవల్ల స్వామి, ప్రధాన కార్యదర్శిగా గాదేపాక రమేష్, కోశాధికారిగా భాస్కర్, ప్రచార కార్యదర్శిగా పంగ రాములను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో నాయకులు బాలచందర్, రమేష్, సోమన, రాములు, బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ అసోసియేషన్ కమిటీ..

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో ఆర్మీ అసోసియేషన్ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా లోడి రామకృష్ణ, అధ్యక్షుడిగా యాస ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా మరాఠి లింగస్వామి, ఉపాధ్యక్షుడిగా లోడి మల్లేష్, కార్యదర్శిగా బత్తిని ప్రదీప్ ఎన్నికయ్యారు. సమావేశంలో ఆర్మీ అసోసియేషన్ సభ్యులు కోల కిట్టు, మక్తాల నర్సింహ, లోడి మల్లికార్జున్, పబ్బతి నవీన్, గుండెగాని వెంకన్న, తవిటి రాజు, ఎలిమినేటి వెంకన్న, గడ్డం సాయిరాం, నాతి మధన్, నాగరాజు, కోరె శివ పాల్గొన్నారు.

శివాజీ యువజన మండలి కమిటీ..

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో శివాజీ యువజన మండలి కమిటీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా కోరె మల్లేశం, ఎండీ అజీమొద్దీన్, అధ్యక్షుడిగా మజ్జిగ నరేష్, ప్రధాన కార్యదర్శిగా తొండల అనిల్‌కుమార్, ఉపాధ్యక్షులుగా మొలుగూరి రాజు, మల్ల క్రాంతి, సహాయ కార్యదర్శులుగా కోరె అశోక్, ఎండి అహ్మద్, కోశాధికారిగా లోడి మహేష్, సాంస్కృతిక కార్యదర్శిగా నాతి వినయ్, క్రీడా కార్యదర్శులుగా పంజాల మధు, ఎండీ యూనిస్ ఎన్నికయ్యారు.

వైశ్య రాజకీయ రణభేరీ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

రామన్నపేట : హైదరాబాద్ పబ్లిక్‌గార్డెన్స్‌లో వచ్చే నెల 3న నిర్వహించనున్న వైశ్య రాజకీయ రణభేరీ వాల్ పోస్టర్‌ను మంగళవారం మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో వైశ్యులకు వాటా కల్పించాలన్నారు. ఈడబ్ల్యూఎస్‌లో వర్గీకరణ తేవాలని, వైశ్య కమిషన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పు ఈశ్వరయ్య, తమ్మిశెట్టి సందీప్, కొంపల్లి విజయానందం, ఉప్పు ప్రకాష్, రాజు, కొంపల్లి సుదేష్, నర్సయ్య, రామిని అంజయ్య, కృష్ణమూర్తి, నవీన్, శ్రీను, వెంకన్న, శీల నాగభూషణం, ఉప్పు శ్రీను, కాచం శ్రీను రాంబాబు పాల్గొన్నారు.

'అదరని ఓ బాటసారి' ఆడియో సీడీ ఆవిష్కరణ

మోత్కూరు : తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ జన్మదినం సందర్భంగా ఆయనపై రాసిన అదరని ఓ బాటసారి.. జనులకు జవాబుదారీ పాట ఆడియో సీడీని మంగళవారం ఆయన స్వగ్రామంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఎమ్మెల్యేపై ఉన్న అభిమానంతో బండారు ప్రభాకర్ ముదిరాజ్ సహకారంతో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో పాటను రాసి పాడిన గాయకుడు చంద్రగిరి ప్రశాంత్ గౌడ్‌లను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిరుమర్తి యాదయ్య, రాములు, చల్లా యాదయ్య, మొగులయ్య, బండ వెంకట్‌రెడ్డి, దండబోయిన సత్తయ్య, విక్రమ్, ఎల్లయ్య, సైదులు, ముత్తయ్య, నర్సిరెడ్డి, రచ్చ విఠల్‌రెడ్డి, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, రామచంద్రు, మల్లయ్య, యాదయ్య, బొంది రెడ్డి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి

బొమ్మలరామారం : నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి సాధ్యమవుతుందని ఏఓ దుర్గేశ్వరి అన్నారు. మండలంలోని మైలారం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఓ రైతుకు అందజేసిన కేఎస్ఎం 1638 రకం వరి రకం పంటను మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండలంలో 46 మంది రైతులకు వరి విత్తన, చిరు ధాన్యాల సంచులను 23 మందికి పెసర విత్తనాలను అందజేసినట్లు తెలిపారు. నాణ్యమైన విత్తనాల ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. ఆమె వెంట ఏఈవో మౌనిక, రైతులు ఉన్నారు.

కొండమడుగు పంచాయతీ కార్యదర్శిగా వెంకటేశ్

బీబీనగర్: మండలంలోని కొండమడుగు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా వెంకటేశ్‌ను నియమిస్తూ మంగళవారం కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఆయనను కొండమడుగు పంచాయతీకి బదిలీ చేశారు. గతంలో ఇక్కడ కార్యదర్శిగా విధులు నిర్వహించిన అలివేలును పంచాయతీ నిధులు దుర్వినియోగం చేశారన్న ఆరోపణలతో ఇటీవల ఆమెను విధుల నుంచి సస్పెం డ్ చేశారు.

వైకుంఠధామం.. వసతులు శూన్యం

- రోడ్డు, విద్యుత్, నీటి సదుపాయం లేక నిరుపయోగం
- పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్న శ్మశానవాటికలు
- అంత్యక్రియలకు తప్పని అవస్థలు



పిచ్చిమొక్కలతో నిండిపోయిన కందిగడ్డ తండా వైకుంఠధామం



శారాజీపేటలో వసతులు లేక నిరుపయోగంగా ఉన్న వైకుంఠధామం

ఆలేరురూరల్ : గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎవరైనా మరణిస్తే వారి దహన సంస్కారాలు చేసేందుకు ఇబ్బందులు కలుగకుండా గత ప్రభుత్వం ప్రతీ పంచాయతీలో వైకుంఠధామాలను నిర్మించింది. ఇందుకోసం ఉపాధిహామీ పథకం నిధుల నుంచి ఒక్కో వైకుంఠధామానికి రూ.12 లక్షలు ఖర్చు చేసింది. ఇందులో భాగంగా మండలంలోని 16గ్రామ పంచాయతీల్లో వైకుంఠధామాలు నిర్మించారు. అయితే ప్రజలకు అందుబా టులో నిర్మించాల్సిన వైకుంఠధామాలను కొన్ని చోట్ల ఊరికి దూరంగా వాగుల ఒడ్డున , మరికొన్ని వైకుంఠధామాలకు వెళ్లడానికి సైతం సరైనదారులు లేని చోట నిర్మించారు. సరైన నిర్వహణ లేక టాయిలెట్లు, స్నానపు గదులు, విశ్రాంతి గదులు సైతం అపరిశుభ్రంగా ఉన్నాయి. నీటిసౌకర్యం, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో వైకుంఠధామాలను ప్రజలు వినియోగించడం లేదు. దీంతో వైకుంఠధామాలు అలంకారప్రాయంగా మారాయి. పిచ్చి మొక్కలు, ముళ్లపొదలతో చిట్టడివులను తలపిస్తున్నాయి.

పర్యవేక్షణ కరువు..

లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన వైకుంఠధామాలపై పర్యవేక్షణ కరువైంది. వైకుంఠధామాల్లో కనీస వసతులు కల్పించ లేదు. చుట్టూ ప్రహరీలు, సీసీ రోడ్లు నిర్మించాల్సి ఉన్నా నేటి వరకు నిర్మించ లేదు. వైకుంఠధామాల్లో పిచ్చిమొక్కలు పెరిగి పరిసరాలు అధ్వా నంగా మారాయి. దీంతో అంత్యక్రి యల నిర్వహణకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో ఊరికి సమీపంలో ఖాళీస్థలాల్లో, వాగుల సమీపంలో ఉన్న గ్రామాల్లో వాగు ఒడ్డున అంత్యక్రియలు జరుపుకుంటున్నారు. వర్షాకాలంలో వాగులు, వరదల కారణంగా అంత్యక్రియలకు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి వైకుంఠధామాల్లో వసతులు కల్పించి వాటిని అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యుత్, నీటి సౌకర్యం కల్పించాలి



గ్రామాల్లో నిర్మించిన వైకుంఠదామాలు అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి. పిచ్చిమొక్కలు, ముళ్లపొదలతో చిట్టడువులను తలపిస్తున్నాయి. సరైన వసతులు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. విద్యుత్, నీటి సౌకర్యం కల్పించడంతో పాటు పిచ్చి మొక్కలను తొలగించి మొక్కలు నాటి శుభ్రంగా ఉండేలా చూడాలని కోరుతున్నాం. – కంతి మహేందర్, శారాజీపేట

వసతులు కల్పిస్తాం



వైకుంఠధామాల్లో వసతులు కల్పిస్తాం. వాటి వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. గ్రామ పంచాయతీల్లో నిధులు ఆధారంగా సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం. ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ఇబ్బందులు లేకుండా చూస్తాం – సత్యాంజనేయ ప్రసాద్, ఎంపీడీఓ, ఆలేరు

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టాప్రా ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఏఓ జగన్‌మోహన్ ప్రసాద్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విశ్రాంతి ఉద్యోగుల సమస్యలను ప్రధానమంత్రి మోదీ కార్యాలయానికి పంపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా సహాధ్యక్షురాలు లింగ అరుణమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మ కంటి బాలరాజు, అధ్యక్షుడు కడారు రమేష్ బాబు, దాసరి అంజయ్య, కోశాధికారి యామగాని బుగ్గయ్య, శకుంతల, భాస్కర్ రెడ్డి , సోమయ్య, గుండు జగన్మోహన్, లక్ష్మీనారాయణ, ఒగ్గు క్రిష్టోఫర్ , సుబ్రహ్మణ్య శర్మ, యాదిరెడ్డి, సీవీ రామనర్సయ్య, శ్రవణ్ కుమార్ , బుర్రా ఆంజనేయులు, భాస్కర్ రెడ్డి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు .

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భువనగిరి : పట్టణంలోని వినాయక చౌరస్తా నుంచి ఎస్ఎల్ఎన్ఎస్ డిగ్రీ కళాశాల వరకు బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ పట్టణ ఏఈ సాయికృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త ఎల్‌టీ లైన్ వేయడంతో పాటు డీటీఆర్‌ల మార్పు వల్ల ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వినాయక చౌరస్తా, పాత బస్టాండ్, శృతినగర్, సంతోష్‌నగర్, పెంటాజీనగర్, ఠాగూర్ రోడ్, గంజ్, ఆర్బీనగర్, సంజీవనగర్, హన్మాన్ వాడ ఏరియాలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. వినియోగదారుల సర్వీసులు కొత్త ఎల్‌టీ లైన్‌కు మార్పు చేసేందుకు కొత్త సర్వీస్ వైరు సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు. ఆయా ప్రాంతాల్లో ఏర్పడే విద్యుత్ సరఫరా అంతరాయానికి విద్యుత్ వినియోగదారుల సహకరించాలని కోరారు.

మహాసభలను జయప్రదం చేయాలి

చౌటుప్పల్ : భువనగిరిలోని రాయగిరిలో ఈ నెల 22, 23తేదీల్లో నిర్వహించనున్న గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా డైరెక్టర్ బండారు నర్సింహ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో మహా సభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘం ఆవిర్భావం నుంచిపెంపకందారుల హక్కుల కోసం నిరంతరం పనిచేస్తుందన్నారు. మహాసభల్లో గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. పెంపకందారులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొండె శ్రీశైలం, బాలరాజు,పాండు, మల్లేష్, జంగయ్య, రమేష్, బీరప్ప, అయిలయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- కలెక్టర్ హనుమంతరావు



గురుకుల పాఠశాల వంట గదిలో కూరగాయలు పరిశీలిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

రాజాపేట : విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గుకుల పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల వంట గదిని పరిశీలించారు. కిచెన్‌కు, డైనింగ్‌కు ఉన్న కిటికీలకు మెష్ జాలీలు ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాల పరిసరాల్లో వ్యర్థాలు లేకుండా చూడాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదవాలని పదవతరగతిలో అత్యధిక మార్కులు వచ్చిన 200 మంది విద్యార్థులకు సైకిళ్లు అందిస్తానని తెలిపారు. అంతకు ముందు తహసీల్దార్ కార్యాయలంలో భూ భారతిలో వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ చేసే ప్రక్రియను పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ అనిత, ఆర్ఐలు రమేష్, నర్సింహులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు త్వరితగతిన పూర్తి చేయాలి

ఇందిరమ్మ ఇళ్లు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన రాజాపేట మండలంలోని బూర్గుపల్లి గ్రామంలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడారు. నిర్మాణానికి అవసరమైయ్యే ఇసుక, ఇటుక, కంకర, స్టీల్, మేస్త్రీల కూలీరేట్ల అధికారులు నిర్ణయించిన రేట్లు చెల్లించాలన్నారు. ఏఈలు ఎప్పటికప్పుడు పురోగతికి సంబంధించిన పాటోలు అప్‌లోడ్ చేయలన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ కూతల నాగవేణి, ఎంపీఓ ఆవుల కిషన్, హౌజింగ్ ఏఈ కోటయ్య, ఏపీఎం నర్సింహ, గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోతి తదితరులు ఉన్నారు.

అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ సీఎం రేవంత్‌రెడ్డి

- మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

యాదగిరిగుట్ట: అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ సీఎం రేవంత్‌రెడ్డి అని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం యాదగిరిగుట్టలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నోరు తెరిస్తే రేవంత్ రెడ్డి అబద్ధాలు ఆడుతున్నారని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వంలో విడతల వారీగా 6లక్షల 47వేల 479 కొత్త రేషన్ కార్డులను అర్హులకు అందజేశారన్నారు. 20,69,033మంది లబ్ధిపొందారని గుర్తు చేశారు. సీఎం హోదాలో ఉన్న రేవంత్‌రెడ్డి బూతు పదాలతో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిని మూడు అడుగుల ఎత్తు ఉన్నావని అనడం సిగ్గుచేటన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నీవు ఎంత ఎత్తు ఉన్నావో చూసుకోమని విమర్శించారు. కేసీఆర్ సహకారంతో నల్లగొండ ప్రజలకు గుదిబండగా మారిన ఫ్లోరోసిస్‌ను తరిమికొట్టి గోదావరి జలాలను తీసుకువచ్చిన ఘనత జగదీశ్‌రెడ్డిది అన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్ విడుదల చేయాలి

గుండాల : పెండింగ్ స్కాలర్‌షిప్ , ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావూడియా రాజు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీజులతో సంబంధం లేకుండా సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆయన వెంట ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వేముల బాలరాజు, సతీష్, బాబుకళ్యాణ్, మమత, శిరీష, పూజ, రాము పాల్గొన్నారు.

నిరుద్యోగులు 'డీట్'ను సద్వినియోగం చేసుకోవాలి



ఎంపీడీఓ కార్యాలయంలో డీట్ యాప్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న అధికారులు

రాజాపేట : నిరుద్యోగులు డీట్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ నాగవేణి, జిల్లా ఈడీసీ మేనేజర్ కుమ్మరికుంట్ల రంజిత్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో చిన్నతరహా, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల ద్వారా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్ఏఎంపీ ప్రాజెక్టుపై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన డీట్ పోర్టల్‌లో నిరుద్యోగులు ప్రతి ఒక్కరూ ఉద్యోగ అవకాశాల కోసం నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం డీట్ పోర్టల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమలో ఎంపీఓ ఆవుల కిషన్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

ఆత్మకూరు(ఎం): ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు నల్ల చంద్రస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని సింగారంలో వికలాంగుల హక్కులపోరాట సమితి, చేయూత పెన్షన్ దారుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. భువనగిరిలో ఈ నెల 22న నిర్వహించ తలపెట్టిన పింఛన్ దారుల గర్జనను విజయవంతం చేయాలన్నారు. అధికారంలోకి రాగానే పింఛన్ పెంచుతామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లోడి ధనుంజయ్య, జామ సుధాకర్, మందుల లింగస్వామి, మందుల కృష్ణ, బత్తుల స్వామి, కారుపోతుల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

భూ భారతి దరఖాస్తులు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

గుండాల : భూ భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ అధికారులు వ్యవసాయ భూమి పట్టాదారులకు సమాచారం ఇవ్వకుండా వ్యవసాయ భూముల మీదకు వెళ్లి పంచనామా చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మద్దెపురం రాజు, బత్తిని భిక్షం, బాలయ్య, సైదులు, ఆంజనేయులు, సైదులు, రేణమ్మ, యాదమ్మ, లక్ష్మి, యాకమ్మ పాల్గొన్నారు.

ఇసుక మాఫియాను అరికట్టాలని వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ధర్మారెడ్డిగూడెం రైతులు

యాదగిరిగుట్ట రూరల్: ఇసుక మాఫియాను అరికట్టాలని డిమాండ్ చేస్తూ మండలంలోని ధర్మారెడ్డి గూడెం గ్రామ ప్రజలు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ధర్మారెడ్డి గూడెం, కమటగూడెం, రఘునాథపురం, వెంకటాపురం గ్రామాల నుంచి ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుక పర్మిషన్ తీసుకుని ఇతర ప్రాంతాలకు ఇసుక తరలిస్తున్నారని ఆరోపించారు. అనంతరం తహసీల్దార్ గణేష్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు శ్రీనివాస్, యాదయ్య, సత్తయ్య., యాదగిరి, నర్సింహులు, మల్లయ్య, ఉప్పలయ్య, దామోదర్, వెంకటస్వామి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గోపగోని సుజాతకు నివాళి



నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో సీపీఎం నాయకురాలు గోపగోని సుజాత వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి గోశిక కరుణాకర్, మాజీ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, మాజీ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, బండారు నర్సింహ, దాసు, శ్రీను, కృష్ణ, విష్ణుకుమార్, పాండు, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు



సభ్యత్వం అందజేస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

తుర్కపల్లి : మండలంలోని పలు పాఠశాలల్లో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం మండల అధ్యక్షుడు బాశెట్టివిష్ణు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పెండింగ్ బిల్లులు చెల్లించాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూదన్, జిల్లా కమిటీ చైర్మన్ బూడిద శ్రీనివాస్, సంకేపల్లి సంపత్, ఈగ శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, గందం శ్రీధర్ పలువురు పీఆర్‌టీయూ నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

బొమ్మలరామారం : మండలంలోని రంగాపూర్ గ్రామంలో గల హైదరాబాద్ డిఫెన్స్ అకాడమి విద్యార్థులకు మంగళవారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంజయ్య, ఎలబోయిన విశ్వనాథ్, ఉమా మహేశ్వరి ,భాను తదితరులు పాల్గొన్నారు.

వసతులు కల్పించాలని వినతి

చౌటుప్పల్: గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో వసతులు కల్పించాలని కోరుతూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పల్లె మధుకృష్ణ , నాయకులు ఎండీ.ఖయ్యూం, యానాల రాజశేఖర్‌రెడ్డి, నత్తి నరేష్, బోయ రాజు తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని షెడ్యూల్ 9లో చేర్చాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం షెడ్యూల్ 9లో చేర్చాలని కోరుతూ బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఏవో జగన్‌మోహన్ ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కళ్లెం కృష్ణ, ఏషాల అశోక్, నాయకులు కస్తూరి బిక్షపతి, జల్లి రాములు, సోమన సబిత, పుట్ట రమేష్, అనమైన వెంకటేష్, చింతల పెంటయ్య, చొప్పరి సత్తయ్య పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని 13వ వార్డు పరిధిలోని వెంకటరమణ కాలనీలో నిర్మించతలపెట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను మంగళవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సీసీ రోడ్డు, అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రామ్‌రెడ్డి, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని పూజలు



జలబిందెల చుట్టూ కప్పకాముడు ఆడుతున్న మహిళలు

రాజాపేట : వర్షాలు కురవాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలోని శివాలయంలో గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు మహిళలు జలబిందెలతో గ్రామంలో కప్పకా ముడు ఆడారు. అనంతరం జలబిందెలను ఊరేగింపుగా తీసుకెళ్లి శివాలయంలోని శివలింగానికి అభిషేకం చేశారు. వర్షాలు కురవాలని పాడి పంటలు బాగా పండాలని పూజలు నిర్వహించారు.

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

తుర్కపల్లి: మండలంలోని దత్తాయిపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ అవుతుందన్నారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో సీత్లా పండుగ



పూజలు చేస్తున్న గిరిజనులు

బొమ్మలరామారం : మండలంలోని గద్దరాళ్ల తండాలో మంగళవారం సీత్లా భవాని పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుతూ తండావాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీత్లా భవాని అమ్మవారికి పాయసం, గుగ్గిళ్లు నైవేద్యంగా సమర్పించారు. కార్యక్రమంలో మల్లేష్ గౌడ్, భూక్యా లింగం, పాండు, భానోత్ సంజయ్,రాజు, గణేష్, మహేష్, మోహన్, అరవింద్, భూక్యా చందు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ పేరుతో మొక్కలు నాటాలి



మొక్క నాటుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

బొమ్మలరామారం : అమ్మ పేరుతో ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం శేఖరయ్య అన్నారు. మండలంలోని మేడిపల్లి జెడ్పీ హైస్కూల్ విద్యార్థి భవ్యశ్రీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పాఠశాల ఆవరణలో విద్యార్థి అమ్మ పేరుపై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గణేష్, గంగదేవి శ్రీశైలం, జ్యోతి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ

భువనగిరి : ఆల్ ఇండియా కాంగ్రెస్ సేవా దళ్ అధ్యక్షుడు లాల్జీ దేశాయ్ జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం పట్టణంలోని వృద్ధాశ్రమంలో కాంగ్రెస్ నాయకులు పండ్లు, దుప్పట్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సేవా దళ్ జిల్లా కార్యదర్శి పిట్టల బాలరాజ్, నాయకులు రవీందర్, జితేందర్, డీఎస్ చారి, ప్రకాష్, నరసింహ, జాని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అల్లుకున్న నిర్లక్ష్యం..!



తీగ మొక్కలు అల్లుకుని ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో గల విద్యుత్ స్తంభానికి చెట్ల తీగలు, పిచ్చి మొక్కలు అల్లుకుపోయి ప్రమాదకరంగా ఉంది. తీగ మొక్కలు పైవరకు ఎగబాకి విద్యుత్ వైర్లను కమ్మేశాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని కాలనీ వాసులు వాపోతున్నారు. వర్షాలు పడినప్పుడు తీగ మొక్కలకు విద్యుత్ సరఫరా జరిగే ప్రమాదం ఉందని అయినా విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. దీనికితోడు లో వోల్టేజీ సరఫరాతో ఫ్యాన్‌లు, టీవీలు పాడైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి స్తంభం చుట్టూ పెరిగి పిచ్చి మొక్కలను తొలగించాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.